VISALAANDHRA VIJAYAWADA PHONE No. 378

4 పేజీలు 7 నయాపైసలు రిజిస్టరు నెం. 203A

విశాలాంధ్ర

సంపుటి 12 | విజయవాడ • 17 డిసెంబరు 1962 • సోమవారం | వెల 250

కంచి
ధర్మవరం
బెంగుళూరు
బెనారస్
పట్టుచీరలకు
లక్ష్మీ జనరల్ స్టోర్స్ గవర్నరుపేట విజయవాడ

సోషలిస్టు - పి.యస్.పి.ల విలీనీకరణపై కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి వ్యాఖ్య

పాట్నా, డిసెంబరు 16

ఉత్తర ప్రదేశ్ శాసనసభలో పి.యస్.పి.-సోషలిస్టు గ్రూపుల విలీనం కావడం ప్రాంతీయంగా ఒక ముఖ్యమైన ఘటనేనని కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ కె. డి. మాలవీయ ఇక్కడ వ్యాఖ్యానించారు.

కాంగ్రెసు - ప్రజా సోషలిస్టుపార్టీల కూడా పన్నహితకరమే అవకాశం లేకపోలేదన్నారు.

కొలంబో సందేశం తెస్తున్న సింహళదూత బొంబాయికి ఆగమనం

సోమవారం ఢిల్లీలో ప్రధాని నెహ్రూను కలుసుకొని, ఆతరువాత పెకింగ్‌కు పయనం

మెదక్ పట్టణానికి నీటిసరఫరా పథకం

ఈ ప్రణాళికలోనే అమలు జరపాలని శాసనమండలిలో శ్రీ గురవారెడ్డి విజ్ఞప్తి

హైదరాబాద్, డిసెంబరు 15

ఒక శాఖకు ప్రత్యేకించబడిన పద్దులో ఖర్చు కాకుండా మిగిలిపోయిన మొత్తాలను వేరే శాఖకు మళ్ళించే ఖర్చు పెడుతున్న విధానాన్ని కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ ఎ. గురవారెడ్డి నేడు ప్రజా శాసనమండలిలో అ ప్రాథమిక విద్య బిల్లుపై చర్చను ప్రారంభిస్తూ విమర్శించారు. మెదక్ పట్టణానికి నీటి సరఫరా పథకాన్ని పరిశీలించటం జరిగింది కనుక ఆ పథకాన్ని ఈ ప్రణాళికలోనే అమలు జరపాలని ఆయన కోరారు. ఉస్మానియా, శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయాల విద్యార్థులకు తగిన సౌకర్యాలు కలిగించాలి, ఆంధ్ర యూనివర్సిటీలో అణు పరిశోధన శాఖ గ్రాంటు కూడా సుంకారెడ్డి గనుక కాకపోవడం వల్ల ప్రయోజనాలు పొందడానికి కృషి చేయాలని ఆయన సూచించారు. నిర్బంధ ప్రాథమిక విద్యా విధానం కింద మధ్యప్రదేశ్ భోజన వసతులతో పాటు ఉచితంగా పుస్తకాలు అందించడం ద్వారా అమలు జరపాలని ఆయన కోరారు. పోషణపోడు, శ్రీశైలం ప్రాజెక్టుల నిర్మాణం పూర్తి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం పట్టుదలతో కృషి చేయాలని శ్రీ గురవారెడ్డి హెచ్చరించారు.

కమ్యూనిస్టు సభ్యులు శ్రీమతి మాదిరెడ్డి సూర్యావతి ప్రస్తావించిన అరక తనకలు పరిశీలించబడతాయని చెప్పారు మెదక్ పట్టణానికి నీటిసరఫరా పథకం మూడో ప్రణాళికలో చేర్చబడ లేదని, ప్రభుత్వం ఈ విషయంపై ఆలోచిస్తుందని ఆయన అన్నారు.

కార్మిక శాఖ మంత్రి జవాబు చెప్పిన మీదట, పథకం అప్రూవ్‌డ్ బిల్లును ఆమోదించారు.

ప్రత్యేక 'నాగభూమి' ఏర్పాటు, మాజీ ఛోంచి స్థానాలకు పంపించడం నేడు ముఖ్యమంత్రి ప్రకటన పెట్టిన రెండు తీర్మానాలను పథకాలు ఆమోదించారు.

అటు పిమ్మట పథకాలు ఆంధ్ర ప్రదేశ్ జిల్లా పరిషత్తులు, పంచాయితీ సమితుల పరిపాలన బిల్లుపై చర్చకు ఉపక్రమించారు.

ఢిల్లీకి శ్రీమతి సిరిమావో 19 వ తేదీ

తరువాతనే రాగలరని వెల్లడి

బొంబాయి, డిసెంబరు 16

కొలంబోలో ఇటీవల సమావేశమైన తటస్థరాజ్యాల సందేశాన్ని ప్రధాని నెహ్రూకు అందజేయడానికి వస్తున్న సింహళ ప్రత్యేక దూత శ్రీ జి యస్ పీరిస్ నేడుదయం యిక్కడికి కొలంబోనుండి వచ్చారు.

ఈ వేళ సాయంత్రం ఆయన న్యూఢిల్లీకి బయలుదేరి వెడతారు రేపు ఆయన శ్రీ నెహ్రూను కలుసుకోగలరు.

సింహళ మాతృ పత్రికను విమానాశ్రయంలో భారత దేశంలోని సింహళ వాణిజ్య మిషనర్ శ్రీ పి. యిమ్ ఆయనకు స్వాగతం పలికారు.

సింహళ ప్రధాని శ్రీమతి సిరిమావో ఢిల్లీని ఎప్పుడు సందర్శించగలరని విలేకరులడుగగా ఇంకా తేదీ నిర్ణయించబడ లేదని ఆయన అన్నారు. ఏది ఏమైనా డిసెంబరు 19వ తేదీ నుండి ఆమె బయలుదేరకపోతారు.

శ్రీ నెహ్రూతో ఆయన తీసుకొని వెడుతున్న సందేశం పై వ్యాఖ్యానించడానికి ఆయన నిరాకరించారు. అలాగే ఈ సందేశాన్ని గురించి ప్రధాన మంత్రితో చర్చించే తేదీకి కూడా చెప్పనిరాకరించారు.

పత్రికా విలేకరులతో ఈ విషయమై వాకిడిచేయుచూ "శ్రీమతి చెప్పేవిలో లేదు" అని అన్నారు.

శ్రీ పీరిస్ ఢిల్లీకి వెళ్ళి చైనా ప్రధాన మంత్రి చౌ ఎన్ లై కలుసుకోనేందుకు పెకింగ్‌కు బయలుదేరతారు

మూలవేతనంలో డి.ఎ. నుకలిపే ఉత్తరువు స్థానిక సంస్థల సిబ్బందికి కూడా వర్తింపు

శాసనసభలో ఆర్థికమంత్రి బ్రహ్మానందరెడ్డి ప్రకటన

హైదరాబాద్, డిసెంబర్ 15

అధిక ధరల అలవెన్సును మూలవేతనంతో కలుపుతూ ప్రభుత్వం చేసిన ఉత్తరువు తనకు గుర్తున్నంత వరకు మున్సిపాలిటీలలోని ఉపాధ్యాయులకు కూడా వర్తిస్తుందని, వారి విషయంలో ఈ ఉత్తరువు ఏ కారణం వల్ల అమలు జరపబడక పోయినా, తాను వెంటనే ఆ విషయాన్ని పరిశీలించగలనని ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నిన్న శాసనమండలిలో సప్లిమెంటరీ ప్రశ్నలపై దర్యాప్తు జవాబు చెబుతూ ఈ విషయాన్ని తెలియజేశారు.

ప్రస్తుత అత్యవసర పరిస్థితి వల్ల 1963-64 కు ప్రణాళికా వ్యయానికి కేంద్రప్రభుత్వం ఇస్తుందనుకొన్న 40 కోట్లు అంటే అవకాశం కనుపించనందున ఈ కాలంలో విద్యాపద్దుపై ఒక కోటి రూపాయల ఖర్చు తగ్గించుకోవలసి వచ్చిందని శ్రీ బ్రహ్మానందరెడ్డి చెప్పారు. అంటే 1963-64 లో ప్రణాళిక వ్యయ కేటాయింపులను మరి 8 కోట్లతో సవరించుకోవలసి యున్నదని కూడా ఆయన అన్నారు 1963-64 లో ఖర్చు పద్దుకు మరి 61 కోట్లు అవసరమై వుండగా, పై పరిస్థితులవల్ల ఖర్చు తగ్గించుకోవలసి వచ్చిందని, దేనికి ఆ ప్రాధాన్యత తగ్గించడానికి ఏకాభిప్రాయ కేటాయింపులు పెంచిన పెద్ద ఆందోళన వస్తోందనీ, అందుచే విద్యా పద్దుపై ఖర్చును ఒక కోటి రూపాయల మేరకు తగ్గించుకోవలసి వచ్చిందని కూడా ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రయోగాలు జరగవని, కొన్ని పాఠశాలలను 'షిఫ్ట్' పద్ధతిపై నడపటం జరుగుతుందని అన్నారు

చిన్న నీటి వనరులు

వ్యవసాయశాఖ పద్దులో కోతవల్ల చిన్న నీటి వనరులకు లోటు జరగకుండా ఆయన హామీ యిచ్చారు. ఈ యేడు చిన్న చిన్న నీటి వనరులకు రు 475 లక్షలు, వచ్చే యేడు రు 700 లక్షలు విధిగా ఖర్చు పెట్టడం జరుగుతుందని ఆయన కోర్కె చెప్పారు

స్థానిక సంస్థల సిబ్బంది

స్థానిక సంస్థల సిబ్బంది, ఉపాధ్యాయులకూడా ప్రభుత్వ సిబ్బందికి యేర్పాటు చేయబడిన సహకార బిల్డింగ్ సొసైటీలు సంఘాలలో చేరడానికి అవకాశం యివ్వాలనే డిమాండ్ విషయం ప్రస్తావించి, అది కేవలం ప్రభుత్వ పథకమని, వీటి ఏర్పాటుకు ప్రభుత్వోద్యోగులను హెచ్చరించారని, ఈ పథకం జనప్రియం కావడానికి సీనియర్ శాసన కర్తలు కృషి చేస్తున్నారని ఆయన వివరించారు. ఇది ఈ కృషిలో మొదటి మెట్టు మాత్రమే కావడంవల్ల ప్రభుత్వం ఈ విషయంలో జాగరూకతతో వ్యవహరిస్తోందని ఆయన చెప్పారు ఈ పథకం గనక విజయవంతమైతే ఈ సంఘాలలో చేరడానికి ఇతరులకు కూడా అవకాశం కలిగించ బడుతుందని ఆయన పేర్కొన్నారు.

ఈ సందర్భంగా ఆయన కేంద్ర ప్రభుత్వం నడుపుతున్న బిల్డింగ్ సొసైటీల సహకార సంఘాల విషయం పేర్కొని, ఈ సంఘాలలో వారు చేరకపోతే లేదా లేకపోతే, అందరూ చేరడానికి అవకాశం వున్నదని, అయితే ఈ సంఘాలు 50 వేలు పెట్టిన జనసాధారణ పట్టణాలకు మాత్రమే పరిమితం చేయబడ్డాయని ఆయన తెలియజేశారు. మన రాష్ట్రంలో గ్రేటర్ హైదరాబాద్, వరంగల్, విజయవాడ, కర్నూలు, విశాఖపట్టణాలకు మాత్రమే ఈ పథకం పరిమితం చేయబడ్డాయని ఆయన చెప్పారు

కరువుపరిహారణ పథకాన్ని సవరించాలి

(మిగతా 8 వ పేజీలో)

కంకిపాడు ఎన్నికల పిటిషన్

విచారణ ముగింపు : జనవరి 4 న వాదనలు

మచిలీపట్నం, డిసెంబరు 15

విజయవాడ తాలూకా కంకిపాడు శాసనసభ ఎన్నికలపై శ్రీ మైనేని లక్ష్మణస్వామి పెట్టిన పిటిషన్ పై యీరోజు యిద్దరు ప్రతివాది శ్రీ చెన్నుపాటి రామకోటయ్య తరఫున పాత్రుల విచారణ జరిగింది ఈ వాటితో పై పిటిషనుపై విచారణ ముగిసింది జనవరి 4వ తేదీన వాదనలు జరుగుతాయి

పిటిషనరు తరఫున శ్రీ బి. బాలముకుందరెడ్డి, ప్రతివాది తరఫున శ్రీ వడ్లమూడి గోపాలకృష్ణయ్యగార్లు హాజరైనారు

శ్రీ కొల్లా వెంకయ్య గారి అరెస్టు

తెనాలి రైలు స్టేషన్‌లో

తెనాలి, డిసెంబరు 16

పార్లమెంటు సభ్యుడూ, ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు సమితి సభ్యుడూ అయిన శ్రీ కొల్లా వెంకయ్యగారిని నేడు మధ్యాహ్నం యిక్కడ రైలు స్టేషన్‌లో అరెస్టు చేశారు.

శ్రీ కొల్లా వెంకయ్యగారు పార్లమెంటు సమావేశాల్లో పాల్గొనడానికి ఆంధ్రకు తిరిగి వస్తూ

ఆయన బాపట్ల కార్యక్రమానికి తెనాలి రైల్వేస్టేషన్‌లో వుండగా ఈ వేళ మధ్యాహ్నం 1 80 గంటలకు పోలీసులు అరెస్టు చేశారు.

శ్రీ వెంకయ్యగారిని యిక్కడినుండి గుంటూరుకు తీసుకొని వెళ్ళారు. (వి వి)

క్యూబా నుండి దాడి ప్రమాదం లేదని కెన్నెడీ ప్రకటన

న్యూయార్క్, డిసెంబరు 15

క్యూబాలో ఈ నాటి పరిస్థితి దాడి జరిగే ప్రమాదం లేదని, అమెరికా అన్యథా కెన్నెడీ గత రాత్రి ఇక్కడ అన్నారు. ఆ విధంగా అలా కొనసాగనీయబోమని కూడా ప్రకటించారు.

న్యూయార్క్స్ ఆర్థిక క్లబ్‌లో ఉపన్యసించిన తరువాత ప్రశ్నలకు సమాధానం చెప్తూ ఇలా ఆయన ఇలా అన్నారు.

"క్యూబా నుండి రష్యా బలగాన్ని తొలగించే దృఢమైన విధానాన్ని అమెరికా అనుసరిస్తుందా" అన్న ప్రశ్నకు ఈ విధంగా చెప్పారు:

"సోవియట్ ప్రధానమంత్రి క్రుశ్చేవ్ మిసైలులు కాంబస్టు, వాటి నిర్వహణకు సంబంధించిన బలగాన్ని తొలగించడానికి మాత్రమే ఒప్పుకొన్నారు."

"అణుశక్తి బలగాన్ని ఉపసంహరించుకొన్నారు. మిగిలిన వారినికూడ ఉపసంహరింపబడునట్లు క్రుశ్చేవ్ చెప్పారు

నీటి ఆంక్షణ, అర్థం చేసుకొనుట మిగతా బాటంతిట ఆటిల మేమీ కాదు అని అన్యథాను చెప్పారు

"ఇది మాకు నిరంతరము ఆందోళన కరమైన విషయం అందుచేతనే ఉపసంహరణ పరిణామమైన పోలియట్‌తో సంభాషణలు కొనసాగిస్తూండడమైనది"

"అక్కడ సోవియట్ సైనిక స్థావరం ఉన్నంతకాలం కేరియాలో శాంతికి ప్రమాదం కాని ఇప్పటి పరిస్థితిలో ప్రమాదం లేదు."

కాన్సులేట్ జనరల్ శ్రీ పెంగ్‌టో హాంగ్ కాంగ్ చేరుకున్నారు. అక్కడ రోజుకే ఈ కార్యాలయం సిబ్బంది మొదటి జట్టుకూడా మనదేశం వదలి పెట్టి వెళ్ళింది.

బొంబాయిలోని చైనా కాన్సులేట్ జనరల్ కార్యాలయం మూసివేత

బొంబాయి, డిసెంబరు 15

బొంబాయిలోని చైనా కాన్సులేట్ జనరల్ కార్యాలయం, ఈ వేళ మూసివేశారు. ఈ ఆఫీసుకు చెందిన సిబ్బంది ఆఖరుజట్టు 7 గురు ఈ సాయంత్రం, బిర్లోరియా నాలుగు, హాంగ్ కాంగ్‌కు బయలుదేరారు. వీరు అక్కడి నుండి పెకింగ్ వెళ్తారు.

ఈ కార్యాలయానికి చెందిన మరో ఇద్దరు ఉద్యోగులు ఆఫీసు ఖాళీచేసి వేరే ప్రయత్నాలు చేసుకోవలసి వచ్చిందని, అందుచే వారు ఢిల్లీకి వెళ్ళి, చైనా దౌత్య కార్యాలయానికి చేరుకుంటారు

ఇంతకు రెండురోజుల క్రితమే చైనా

"చైనాను పార్టిగా ఓడించగలం"

హైద్రాబాద్‌లో కాంగ్రెసు శాసనసభ్యుల సమావేశంలో శ్రీ మొరార్జీ ప్రసంగం

హైద్రాబాద్, డిసెంబరు 16

చైనా దురాక్రమణ వలన దేశంలో సరికొత్త పరిస్థితి ఏర్పడిందన్నారు భారతీయులు ఎల్లప్పుడూ శాంతియుత పద్ధతులకే విశ్వసించేవారు. అలాంటి శాంతియుత పద్ధతుల ద్వారానే దేశ స్వాతంత్ర్యాన్నికూడా సాధించుకొన్నారు. అలాంటివారు దేశం తమపై యుద్ధంబడిన యుద్ధంలో పాల్గొనవలసి వచ్చిందని ఆయన వివరించారు

అయితే కేంద్రక్రితం చైనావారు మన భూభాగాలు కొంతవరకు ఆక్రమించుకొనగా, చైనా వారితో మనం యుద్ధం ప్రకటించి వుండలేదని శ్రీ మొరార్జీ దేశాయి అన్నారు. చైనా వారిని మనం మిత్రులుగానే భావించడమే యిందుకు కారణమన్నారు. చివరివరకూ చైనా వారిని చేస్తూ వేస్తున్నదనీ, కాని అకస్మాత్తుగా చైనావారు మన దేశంపై దాడి చేశారని అన్నారు.

చైనావారు మన నల్లని కోడించి అక్రమణ పరచారనీ, ఈ అక్రమణాన్ని మనం తుడిచి వేసుకోవాలనీ శ్రీ మొరార్జీ ఉద్బోధించారు. మన ఆత్మగౌరవానికి, ప్రతిష్ఠకు భంగం కలిగే విధంగా మనం రాజీపడే సమస్యే లేకే లేదన్నారు.

మన హక్కులను మనం కాపాడుకోవలసిన సమస్యలేవు అవసరమైతే మనం మనుగడ వదిలిపోవడానికి కూడా సిద్ధమే అన్ని దేశాల నుండి మన సంపదహాయం తీసుకుంటూ ఒక దేశే ఆ పనిచేయడం రాజీపోయినప్పటికీ మనం లొంగిపోయే సమస్యేలు ఇది ప్రభుత్వ, ప్రజల దృఢ సంకల్పం" అని శ్రీ మొరార్జీ దేశాయి అన్నారు.

మార్షల్ నాల్టు ఢిల్లీ ఆగమనం

చైనా ఇటీవలనే సందర్శించిన బ్రిటిష్ దౌత్య ప్రతినిధి

న్యూఢిల్లీ, డిసెంబరు 15

భారత దేశంలోని మాజీ బ్రిటిషు హైకమిషనర్ మార్షల్ మార్షల్ నాల్టు బర్మా నుండి నేడుదయం యిక్కడికి వచ్చారు.

ఆయన విదేశాంగ మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీ యస్ కె దేశాయితో కలుసుకొన్నారు. ఆయనతో బ్రిటిషు హైకమిషనర్ సర్ పాల్ గోర్ బూత్‌తో కూడా వున్నారు.

ఇటీవలనే చైనావారు సందర్శించి వచ్చిన మార్షల్ నాల్టు రేపు ప్రధాని నెహ్రూను కలుసుకొంటారు.

భారతదేశంలో ఆయన మూడు నాలుగు రోజులుంటారు. ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీ దేశాయినీ, రక్షణ మంత్రి శ్రీ చవాన్‌నూ ఆయన కలుసుకుంటారు

మార్షల్ నాల్టు ఢిల్లీకి ప్రత్యేక మైన పని మీద ఏమీ రాలేదని అంటున్నారు.

ప్రతి గ్రామంలోను ఒక లేబర్ బ్యాంకు

ప్రభుత్వం యేర్పాటు చేస్తుందని శాసనమండలిలో ప్రణాళికామంత్రి డా॥ యం. చెన్నారెడ్డి ప్రకటన

హైదరాబాద్, డిసెంబరు 15

కేంద్ర ప్రభుత్వం సూచించిన విధంగా ప్రతి గ్రామంలోనూ లేబర్ బ్యాంకును ఏర్పాటు చేయనున్నట్లు, రాష్ట్ర ప్రభుత్వ ప్రణాళికా శాఖమంత్రి శ్రీ డా॥ యం. చెన్నారెడ్డి నేడు శాసనమండలిలో ప్రకటించారు.

ఆంధ్రప్రదేశ్ పంచాయితీ సమితులు, జిల్లా షెడ్యూల్డ్ పరిషత్తుల పరిపాలన బిల్లును ప్రతిపాదిస్తూ ఆయన ఈ విషయం తెల్లడించారు.

గ్రామంలో, కౌలుదారులు, వ్యవసాయ కూలీల పేర్ల పట్టిక ఈ లేబర్ బ్యాంకులు కల్పిస్తుంటారు, వీరంతా వారానికి ఒక గంట శ్రమదానం చేయవలసి వుంటుందని ఆయన చెప్పారు.

ఈ లేబర్ బ్యాంకుల్లోని సభ్యులు నిరక్షరాస్యత నిర్మూలనం గ్రామాలలో బ్రహ్మచారులకే పుస్తకాలను చదువుకొనడం, నీటివనరుల అభివృద్ధికి వ్యవసాయ దారులకు సహాయం చేయడం, పంచదార భూమిలను క్రమపరచడం మొదలగు పనులను ప్రధానమైన విధులు నిర్వహించాల్సి వుంటుందని ఆయన పేర్కొన్నారు. సభ్యులుచేసిన శ్రమదానానికి వారు మార్కులు కూడా పెట్టడం, కొంత నిర్ణీత గడువు పూర్తి కాగానే అలా కూడగట్టిన డబ్బును గ్రామానికి ఉపయోగపడే పనులకు వినియోగించడం జరుగుతుందని శ్రీ చెన్నారెడ్డి తెలియజేశారు

(ఈ బిల్లును ప్రదేశ్ శాసనసభ ఆమోదించిన విషయం పాఠకులకు తెలిసిందే. సం.)

బిల్లుకు ప్రతి పక్షాలు ప్రవేశపెట్టిన సవరణలను నిరాకరించి, పథకాన్ని బిల్లును ఆమోదించారు.

దేశంలో ధరల పరిస్థితి

కేంద్ర ఆహార ఉపమంత్రి థామస్ అభిప్రాయం

మద్రాసు, డిసెంబరు 15

భారత ప్రభుత్వ ఆహారశాఖ ఉపమంత్రి శ్రీ ఎ. యం. థామస్ నేడిక్కడ మాట్లాడుతూ, ఈ మధ్యకాలంలో ధరలు పెరుగుదలకు కారణం రకరకాల పారిశ్రామిక రంగాలలో పెంచడమేనని, ఈ అడ్డంకులు తొలగినంతనే ధరలు [illegible] పరిస్థితి సర్దుకుంటుందని తెలియజేశారు.

శ్రీధామస్ నిన్న పొయంత్రం [illegible] నుండి యిక్కడకు వచ్చారు. రేపు ఉదయం బయలుదేరి ఎర్నాకులం వెళ్ళి, అక్కడ కాలిక్టు, త్రిచూర్ [illegible] తరువాత ఈ నెల [illegible]

తంజావూరు జిల్లాలో నడుపు వలన పెరిగిన ధరలను తగ్గించడానికి ప్రభుత్వం యేర్పాటు చేస్తుందని చెప్పారు ధాన్యం ప్రొక్యూర్‌మెంటు ధరలు పెంచడం జరగడం వల్ల పరిస్థితిలో కాటిని అలాగే వుంచుతామన్నారు. ప్రజలకు గిట్టుబాటు ధరలను యివ్వడం ద్వారా అధికోత్పత్తిని ప్రోత్సహించాలనే వుందని, కాని యిప్పుడు ప్రొక్యూర్‌మెంటు చేట్టను పెంచడం యింకా తమకు నిర్ణయమేనీ [illegible] చెప్పారు.

దక్షిణాదిలో ముఖ్యంగా ప్రదేశ్, మైసూరు రాష్ట్రాల పరిస్థితి చాలా ముప్పుగా వుందని శ్రీ థామస్ అభిప్రాయపడ్డారు.

సరిహద్దు వివాదంపై సింహళ డిప్యూటీ స్పీకర్ కి

కొలంబో, డిసెంబరు 15

సింహళ ప్రతినిధులపక్ష డిప్యూటీ స్పీకరు శ్రీ హెన్రీ పెరేరా ఈరోజు ప్రకటనచేస్తూ భారత-చైనా సరిహద్దు వివాదాలలాంటి సమస్యలపై ఏ మైనా దౌత్యపరమైన మార్గాలు చైనా వారు అవలంబించడాన్ని నిరసించారు.

చైనావారి విధానంలోని నిర్లక్ష్యం సామరస్యాన్ని ఆయన విమర్శించారు.

21 12 62 నుండి
అయ్యో రాత! పంచిప్పుడు! దిక్కుమాలిన పెంచేసరికి నాతలప్రాణం తోకకి వస్తోంది తగ్గట్టు మూడ్రోజుల్లో డాక్టరయ్య పిలిచేసి అలాంటివో మూడురణాలయాలకొక మరణాన్ని పంపించి వాడిపేరు చిగురు బిసిరేసిన కొసరువంకాయంత చాలడం లేదని అడగడానికి పెదవని, తిరుగుటాటు చేస్తుంది వెళ్లగొట్టేకాం దానిపతితం వెళ్లు
విజయగోపాల్ జారి
చిట్టితల్లి
కథనాయకుడు తి

రేడియో

మంగళవారం, డిసెంబరు 18
ఈ 1884, మార్గశిర 27

విజయవాడ

857.1 మీ (840 కిలోహెర్ట్జ్)

ఉదయం: 6-30 సుప్రభాతం, 6-35 ప్రసార తరంగిణి; 6-45 భక్తి రంజని: లీలాపుకుని కృష్ణకర్ణామృతం, 7-0 తె. వా., 7-15 శ్రీవేంకటేశ్వరం, 7-20 సంగీతకీర్తన (వి 5), 7-30 భయాలీ; 7-45 భక్తి సంగీతం, 8-0 ఆం వా, 8-15 హిం. వా; 8-30 జేబులు, 9-0 సమాప్తి.

మధ్యాహ్నం 11-30 రాష్ట్రగానం, 11-40 ఉన్నత పాఠశాలలకు (హై 5), 12-10 గీతమంజరి; 12-30 కార్మికులకు (హై 5), 1-00 పేరంటం, 1-30 గాత్ర సంగీతం, 1-50 తె. వా., 2-0 సమాప్తి.

సాయంత్రం: 5-0 స్థానిక ప్రసారములు; 5-05 ప్రాం వా, 5-30 గ్రామస్థుల రేడియో గోష్ఠి, 7-0 తె. వా, 7-15 గ్రామస్థులకు, 7-30 సాహిత్య సందిని, 7-45 రేడియో వార్తావాహిని 8-0 హాంజయ్యం [సూపకం], 8-30 ఉద్భటుకుకథలోపలి, 8-45 ఫిల్మ్ సంగీతం, 9-55 ఆంగ్లము, 9-0 ఆం. వా, 9-15 బదరవన, 9-30 విద్యాల ఆంజనేయ భాగవతారి హరికథ, 10-55 సమాప్తి.

హైదరాబాద్ - బి

89.43 మీ (8365 కిలోహెర్ట్జ్)

ఉదయం: 6-30 హై. ఎ. వరె, 7-45 ప్రసార సమాప్తి

49.02 మీ (6120 కిలోహెర్ట్జ్)

8-0 హై ఎ. వరె, 9-00 సమాప్తి.

42.03 మీ (7140 కిలోహెర్ట్జ్)

మధ్యాహ్నం 11-40 హై ఎ వరె, 12-10 శ్రీ రాజుగారు, 12-30 హై ఎ వరె; 2-00 శ్రీ రాజుగారు, 2-30 సమాప్తి.

60 12 మీ (4990 కిలోహెర్ట్జ్)

సాయంత్రం: 6-0 హై ఎ వరె, 6-30 గ్రామస్థులకు, 7-0 తె. వా, 7-15 గ్రామస్థుల రేడియో గోష్ఠి, 7-30 హై ఎ వరె, 8-0 లక్షదీపం, 8-15 హై ఎ. వరె, 9-15 శ్రీ సుసంగీతం, 9-30 వార్తావళి (వి 5), 10-30 హై ఎ. వరె, 11-00 సమాప్తి.

మద్రాస్ - బి

311 8 మీ (1420 కిలోహెర్ట్జ్)
60 98 మీ (4920 కిలోహెర్ట్జ్)

ఉదయం 6-45 తుంగభద్ర గానం, 7-0 తె. వా; 7-15 సంగీతరంజని, 7-30 శ్రేయోదేవి స్వరాలు, 7 45 వార్తా వాహిని [తమిళం], 8-0 ఆం వా 8-15 సమాప్తి.

మధ్యాహ్నం: 12-00 కార్మికులకు, 12-30 సమాప్తి

1-00 కరణం; 1-30 ఆం వా, 1.40 గీతమంజరి; 1-50 తె వా, 2-0 మధురగీతం, 2-10 సమాప్తి.

సాయంత్రం 5-40 బాలానందం [పాఠశాల శ్రేయిదిగళ్]; 6-30 వాతావరణసూచన, స్థానిక ప్రసారములు (ఆంగ్లం), 6-50 కార్యక్రమ వివరణ [తమిళం], 7-55 టి. వి. పొందరాజన్, 7-0 తె వా; 7-15 గోబువాద్యం, 7-30 కుటుంబనియంత్రణం [తమిళం]; 7-45 కేబుత్ర (వి 5), 8-55 ఆంగ్లము, 9-0 ఆం. వా, 9-15 దూపం [ఆంగం], 9-30 మా రూపాయి నోట్ [బాణీ, తమిళం], 9-45 సంగీతామృతం, 10-55 సమాప్తి

గూడూరు సమీపపద్ద ట్రంకురోడ్డు బిడ్డికి నష్టం

గూడూరు, డిసెంబరు 15

గూడూరు పరిసరాలలో 85-5 కి మైలురాయిపద్ద ట్రంకురోడ్డుపై వున్న వంతెన తగిలాక పాయింట్రం ఆగకుంటు లక్షలాదిపోయింది గూడూరు-నెల్లూరు మధ్య రాకపోకలు స్థగితమయ్యాయి. ముగ్రాబుకుండి నెల్లూరుకు వచ్చే లారీలు ప్రకాశం మీదుగా తిరిగి వస్తున్నాయి. హైవేపు డిపార్టుమెంటువారు ఇనుకబస్తాల సహాయంతో కాజ్వేకి ప్రయాణానికి ఏర్పాట్లు జేస్తున్నారు. మామూలు పరిస్థితులు ఏర్పడేటానికి కనీసం వారం రోజులయినా పట్టవచ్చు. (వి.వి.)

సాహిత్యసందిని (వి 5), 7.45 రేడియో వార్తావాహిని, 8-0 ప్రసంగం [ఉర్దూ], 8-10 విరాళ సంగీతం, 8-15 పరిచయ పత్రిక; 8-40 జోకేటి కెఎ కేశ్వర్లు సంగీత కచేరీ, 8-55 ఆంగ్లము, 9-0 ఆం వా, 9-15 ఉ వా, 9-30 సంగీత కచేరీ (బొంబాయినుండి రికార్డు), 11-00 సమాప్తి.

హైదరాబాద్ - బి

89.43 మీ (8365 కిలోహెర్ట్జ్)

ఉదయం: 6-30 హై. ఎ. వరె, 7.45 ప్రసార సమాప్తి

49.02 మీ (6120 కిలోహెర్ట్జ్)

8-0 హై ఎ. వరె, 9-00 సమాప్తి.

42.03 మీ (7140 కిలోహెర్ట్జ్)

మధ్యాహ్నం 11-40 హై ఎ వరె, 12-10 శ్రీ రాజుగారు, 12-30 హై ఎ వరె; 2-00 శ్రీ రాజుగారు, 2-30 సమాప్తి.

60 12 మీ (4990 కిలోహెర్ట్జ్)

సాయంత్రం: 6-0 హై ఎ వరె, 6-30 గ్రామస్థులకు, 7-0 తె. వా, 7-15 గ్రామస్థుల రేడియో గోష్ఠి, 7-30 హై ఎ వరె, 8-0 లక్షదీపం, 8-15 హై ఎ. వరె, 9-15 శ్రీ సుసంగీతం, 9-30 వార్తావళి (వి 5), 10-30 హై ఎ. వరె, 11-00 సమాప్తి.

మద్రాస్ - బి

311 8 మీ (1420 కిలోహెర్ట్జ్)
60 98 మీ (4920 కిలోహెర్ట్జ్)

ఉదయం 6-45 తుంగభద్ర గానం, 7-0 తె. వా; 7-15 సంగీతరంజని, 7-30 శ్రేయోదేవి స్వరాలు, 7 45 వార్తా వాహిని [తమిళం], 8-0 ఆం వా 8-15 సమాప్తి.

మధ్యాహ్నం: 12-00 కార్మికులకు, 12-30 సమాప్తి

1-00 కరణం; 1-30 ఆం వా, 1.40 గీతమంజరి; 1-50 తె వా, 2-0 మధురగీతం, 2-10 సమాప్తి.

సాయంత్రం 5-40 బాలానందం [పాఠశాల శ్రేయిదిగళ్]; 6-30 వాతావరణసూచన, స్థానిక ప్రసారములు (ఆంగ్లం), 6-50 కార్యక్రమ వివరణ [తమిళం], 7-55 టి. వి. పొందరాజన్, 7-0 తె వా; 7-15 గోబువాద్యం, 7-30 కుటుంబనియంత్రణం [తమిళం]; 7-45 కేబుత్ర (వి 5), 8-55 ఆంగ్లము, 9-0 ఆం. వా, 9-15 దూపం [ఆంగం], 9-30 మా రూపాయి నోట్ [బాణీ, తమిళం], 9-45 సంగీతామృతం, 10-55 సమాప్తి

పోయినది

[illegible] కాన్సెలేషన్ ఆఫ్ [illegible] ఇన్సూరెన్స్ కంపెనీ [illegible] పోయినది. [illegible] 760 17280 [illegible] ఈ లేఖనుండి [illegible] మళ్లీ [illegible] పోలీసు [illegible]

(సం) పి యస్ సుందరం,
డివిజనల్ మేనేజరు, మచిలీపట్నం.

స్పెన్సర్స్. ది బాంబే కంపెనీ (ప్రైవేట్) లిమిటెడ్,

169, క్రాస్వే మద్రాసు - 1, వారి

మైల్డ్ స్టీల్ వుడ్ స్క్రూలకు

ఆంధ్ర, మద్రాసు, మైసూరు స్టేట్లకు సోల్ సెల్లింగ్ ఏజంట్లుగ నియమించినట్లు ప్రకటించ సంతసించుచున్నాము.

శ్రీ నారాయణ ఇండస్ట్రీస్,

పెదపులివర్రు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము పబ్లిక్ వర్క్స్ డిపార్టుమెంట్

చిట్ టెండరు నోటీసు

విజయవాడదగ్గ కృష్ణానదిపై వంతెనకట్టుకు స్థంభాలు మరియు యూ (తప్పుస్థానికి కాంక్రీట్ పైల్స్ యూ (ప్రస్సు నిర్మించుట.

పైన పేర్కొనిన పనికి తక్కువ వేస్తూ కాంట్రాక్టు రేటులో పేర్కొనిన టెండర్లు కృష్ణాజిల్లా కలెక్టరు గారి ఆఫీసులో గల కాంట్రాక్టర్ల దగ్గరనుండి విజయవాడలోనున్న వారి ఆఫీసులో కి పాయంత్రము 4-00 లకు తీసుకోబడును. టెండర్లు విడిగా పంపకూడదు.

రోడ్డు పేరు	ప్రధాన కొలతలు	టెండరు ఫారము ఖరీదు
ప్రధానకాల్వ బ్రాంచి		
డిస్ట్రిబ్యూటరీ నెం. 1 నుండి 5	రు. 3125	5-10
,, 6, 7 మరియు 18	రు. 2250	5-10
,, 46 నుండి 49 మరియు 55, 56	రు. 4250	5-10
,, 61 నుండి 68 మరియు 66, 67	రు. 8875	5-10

పూర్తి వివరములకొరకు దరఖాస్తు పెట్టుకొనుటకు ఆఖరు తేది 31-12-62 మధ్యాహ్నం విజయవాడ సర్కిల్ ఆఫీసులో పంపాలి.

యస్. నుబ్బారావు,
సూపరింటెండింగు ఇంజనీరు విజయవాడ సర్కిలు

ఈ వారం ధరల సమీక్ష

విజయవాడ, డిసెంబరు 15

(విజయవాడ మార్కెటింగు ఆఫీసు తేదీ 14-12-62 తో అంతకుముందు వారములో ధరల సమీక్ష)

వాతావరణం: ఈ వారం వాతావరణం చిరుచలులు 1 టిక్కోలు మార్కెటుకు: క్రిందటివారపు నిల్వలు, ఈ వారపు దిగుమతులతో సహా ఉన్న 9652 క్వింటాల్స్ విక్రయంలో ఈ వారం 4912 క్వింటాల్స్ విక్రయం ఖర్చులు గా వారాంతమునకు 4740 క్వింటాల్స్ విక్రయం మిగిలియున్నది

2 తెనాలి మార్కెట్టుకు: క్రిందటి వారపు నిల్వలు, ఈ వారపు దిగుమతులతో సహా ఉన్న 8287 క్వింటాల్స్ విక్రయంలో ఈవారం 1854 క్వింటాల్స్ విక్రయం ఖర్చులు గా వారాంతమునకు 6933 క్వింటాల్స్ విక్రయం మిగిలియున్నది

3 నెల్లూరు మార్కెట్టుకు: క్రిందటి వారపు నిల్వలు, ఈ వారపు దిగుమతులతో సహా ఉన్న 10,838 క్వింటాల్స్ విక్రయంలో ఈవారం 7703 క్వింటాల్స్ విక్రయం ఖర్చులు గా వారాంతమునకు 8135 క్వింటాల్స్ విక్రయం మిగిలియున్నది

4 ఏలూరు మార్కెట్టుకు: క్రిందటి వారపు నిల్వలు, ఈ వారపు దిగుమతులతో సహా ఉన్న 81,259 క్వింటాల్స్ విక్రయంలో 2300 క్వింటాల్స్ విక్రయం ఖర్చులు గా 29,059 క్వింటాల్స్ విక్రయం మిగిలియున్నది

5 కేరళ్లపాడు మార్కెట్టుకు: క్రిందటి వారపు నిల్వలు, ఈ వారపు దిగుమతులతో సహా ఉన్న 1454 క్వింటాల్స్ విక్రయంలో ఈ వారం 210 క్వింటాల్స్ విక్రయం ఖర్చులు గా వారాంతమునకు 1244 క్వింటాల్స్ విక్రయం మిగిలియున్నది.

6 గుంటూరు మార్కెట్టుకు: క్రిందటి వారపు నిల్వలు, ఈవారపు దిగుమతులతో సహా ఉన్న 5294 క్వింటాల్స్ విక్రయం, 3207 క్వింటాల్స్ కేవలం, 440 క్వింటాల్స్ మిర్చి, 1480 క్వింటాల్స్ పెసర్లలో ఈవారం 840 క్వింటాల్స్ విక్రయం, 650 క్వింటాల్స్ కేవలం, 200 క్వింటాల్ మిర్చి, 820 క్వింటాల్స్ పెసర్లు ఖర్చులు గా వారాంతమునకు 1447 క్వింటాల్స్ విక్రయం, 2557 క్వింటాల్స్ కేవలం, 220 క్వింటాల్స్ మిర్చి, 1160 క్వింటాల్స్ పెసర్లు మిగిలియున్నది

7 విజయవాడ మార్కెట్టుకు: క్రిందటి వారపు నిల్వలు, ఈ వారపు దిగుమతులతో సహా ఉన్న 24,820 క్వింటాల్స్ విక్రయం, 2089 క్వింటాల్స్ కందులు, 8265 క్వింటాల్స్ మినుములు, 4072 క్వింటాల్స్ కేవలంలో ఈవారం 22,620 క్వింటాల్స్ విక్రయం, 600 క్వింటాల్స్ కందులు, 695 క్వింటాల్స్ మినుములు, 805 క్వింటాల్స్ పెసలు, 855 క్వింటాల్స్ ఖర్చులు గా వారాంతమునకు 2400 క్వింటాల్స్ విక్రయం మిగిలియున్నది

8 విశాఖపట్నం మార్కెట్టుకు: క్రిందటివారపు నిల్వలు, ఈ వారపు దిగుమతులతో సహా ఉన్న 12 క్వింటాల్స్ మినుములు, 83 క్వింటాల్స్ పెసలు, 58 క్వింటాల్స్ కేవలంలో, 40 క్వింటాల్స్ పెసలు, 60 క్వింటాల్స్ కేవలం ఖర్చులు గా వారాంతమునకు 37 క్వింటాల్స్ మినుములు, 11 క్వింటాల్స్ పెసలు 18 క్వింటాల్స్ కేవలం, 23 క్వింటాల్స్ పెసర్లు మిగిలియున్నవి

9 జంగారెడ్డిగూడెం మార్కెట్టుకు: క్రిందటివారపు నిల్వలు ఈ వారపు దిగుమతులతో సహా 5390 క్వింటాల్స్ పొగాకు, 120 క్వింటాల్స్ ఉలవలు, 68 క్వింటాల్స్ దింతపండు, 100 క్వింటాల్స్ తుంకుళ్ళలో ఈ వారం 100 క్వింటాల్స్ పొగాకు, 50 క్వింటాల్స్ ఉలవలు, 6 క్వింటాల్స్ దింతపండు, 80 క్వింటాల్స్ తుంకుళ్లు ఖర్చులు గా ఈవారం 5290 క్వింటాల్స్ పొగాకు, 70 క్వింటాల్స్ ఉలవలు, 82 క్వింటాల్స్ దింతపండు, 70 క్వింటాల్స్ తుంకుళ్లు మిగిలియున్నవి

జంగారెడ్డిగూడెం మార్కెట్టుధరలు

1. పొగాకు రు 888.00.
2. ఉలవలు రు 56-00 ఈ వారము రు 1.00 పెరిగినది.
3. దింతపండు రు 72-00
4. తుంకుళ్ళు రు 70-00.

ధరల సమీక్ష: ధాన్యం మొదటి రకం: ఆముదాలవలసలో రు 1.88, పార్వతీపురంలో 1 58 పెరిగినది

రెండవ రకం: ఆముదాలవలసలో రు 1 88, పెరిగినది. చిత్తూరులో 1.84, భీమవరంలో రు 4 61 తగ్గినది

మిల్లుబియ్యం: మొదటిరకం ఆముదాలవలసలో రు 2 28, పార్వతీపురంలో 4 00 పెరిగినది. కాకినాడలో నంబర్ 2 01 తగ్గినది.

రెండవ రకం: ఆముదాలవలసలో రు 2.86, పార్వతీపురంలో 4 00 పెరిగినది. పెద్దాపురంలో ఎర్రకేజ్లు 1.00 తగ్గినది.

బార: అస్సాంబాటం: కలకత్తాలో రు 8 84 పెరిగినది.

మొదటి రకం: ఆముదాలవలసలో రు 1 81, తగ్గినది.

రెండవ రకం: ఆముదాలవలసలో రు 1.88 పెరిగినది విజయవాడలో 1 84 తగ్గినది.

మూడవ రకం: విజయవాడలో రు 2-00 పెరిగినది రాజమండ్రిలో రు. 4-00, విజయనగరంలో రు. 1 22 ఆముదాలవలసలో రు. 1 62 తగ్గినది.

తడిపప్పు అమెరికన్ కేటు పాలెంలో రు. 7 09 పెరిగినది. రాజోలులో రు. 4 00 తగ్గినది

ఇండియన్ రకం రాజోలులో, 4 91 బస్తాలు 4 28 తగ్గినది. ఉప్పాడ కేటు పాలెంలో 14 65, రాజోలులో రు 8-00 తగ్గినది.

పసుపు దుగ్గిరాలలో 18 87 తగ్గినది కడపలో 2-00 పెరిగినది కొయ్యూరు, దుగ్గిరాలలో రు. 11-12 తగ్గినది

బెల్లం మొదటిరకం: ఆకనాపల్లిలో రు 2-10, హిందూపురంలో రు 5-00, చిత్తూరులో 1-88 పెరిగినది

రెండవరకం ఆకనాపల్లిలో రు 4-70, హిందూపురంలో రు 2-40, చిత్తూరులో 1-16 పెరిగినది.

మూడవరకం ఆకనాపల్లిలో 4-70 హిందూపురంలో 5-25 పెరిగినది

ఉల్లిపాయలు బళ్ళారి కొత్త పల్లి సూడెంలో 11-00, హిందూపురంలో 2-50, కడపలో 4-76 పెరిగినది

బాటు హిందూపురంలో 2-50 తగ్గినది

తొమ్మలు పత్తి: అనంతపురంలో 2 00, సంధ్యాలలో 2-99, పర్వతాపురంలో 2-99 తగ్గినది

మిర్చి జేకలాలి: గుంటూరులో రు 25-00 పెరిగినది కడపలో రు 85-00 తగ్గినది జి 3 గుంటూరు, గుంటూరులో రు 30-00 పెరిగినది జి 3 దన్న గుంటూరులో రు 80-00 పెరిగినది

కొబ్బరికాయలు. కొత్తది: పాలకొల్లులో రు 5-00 పెరిగినది పాతది. పాలకొల్లులో రు 5-00 పెరిగినది

మిర్చి: లావు: రాజమండ్రిలో రు 5-00 తగ్గినది. సన్నది: విజయవాడలో రు 8-00 పెరిగినది.

భారతదేశంలో చమురు పరిశ్రమాభివృద్ధి

పశ్చిమ దేశాలవారు పాల్గొనవచ్చునని మంత్రి శ్రీ కె. డి. మాళవియా ఆహ్వానం

న్యూఢిల్లీ, డిసెంబరు 15

మన దేశంలో చమురు పరిశోధన, ఉత్పత్తి, పంపకం విషయంలో ప్రయివేటు యజమానులకు ముఖ్యంగా పశ్చిమ రాజ్యాల చమురు కంపెనీలకు తగిన అవకాశం ఇవ్వాలనే ఆలోచనలో ప్రభుత్వం గలదని గనులు, చమురుశాఖా మంత్రి శ్రీ కె డి మాళవియా నేడిక్కడ ప్రకటించారు

యుద్ధప్రాతిపదికన కారణంగా ఇటువంటి పరిశోధన, ఉత్పత్తి, పంపకాల విషయంలో ప్రభుత్వం తగినంత కంట్రోలు చుట్టుకోవాలని ఉద్దేశించిన తున్నప్పటికీ ఈ ఆలోచన తమకు కలదని ఆయన వివరించారు.

ప్రభుత్వ యాజమాన్యంగల 'ఇండియన్ ఆయిల్ కంపెనీ' మొదటి సర్వీసు నేడక్కడ ప్రారంభోత్సవం జరుపుకున్న శ్రీ మాళవియా పైవిధంగా చెప్పారు

విదేశాలనుండి దిగుమతి చేసుకొనే చమురును, స్వదేశంలో తయారయ్యే పెట్రోలియం పరికరాలను పంపిణీ చేసేందుకు మూడు సంవత్సరాల క్రిందట ఈ కంపెనీ ఏర్పడింది.

చమురు పరిశ్రమ విషయంలో ప్రయివేటు పెట్టుబడిదారులు పాల్గొనడానికి తగిన పరిస్థితులను ప్రభుత్వం కొంతకాలం నుండి ఆశ్రయిస్తూనే వుందని ఆయన వివరించారు.

"భారతదేశంలో ప్రయివేటురంగంలో చమురుపరిశోధన అభివృద్ధి చేసిన తగిన పరిస్థితులు వారికి మేము పూర్తిగా ఆహ్వానించుతున్నాం తమ ప్రతిపాదనలతో వారు మాతో సహకరించ దలచినట్లయితే వారికి స్వాగతం పలుకుతాం అయితే అది చమురుయంత్రాల విషయంలో నిండిపోలేదు వుండనవసరం లేదన్నారు.

మన దేశంలో పెట్రోలియం పరికరాలకు డిమాండ్ తృప్తి పరచాలంటే కాదాపు ఒక కోటి అరవైలక్షల టన్నులవరకూ వుండవచ్చునని, కాలంగోట్లు ప్రణాళికాంతానికి దాదాపు రెండుకోట్ల 50 లక్షల టన్నుల అవసరం కలుగవచ్చు మన దేశంలో తగినంతగా మూలధనపు కర్మాగారాలను నెలకొల్పి, విదేశ దిగుమతులను తగ్గించాలని ఉద్దేశిస్తున్నదని తెలియజేశారు.

ప్రయివేటు సంస్థలు ఇదివరకే ప్రయివేటు రంగంలోని ఆయిల్ కంపెనీలనుండి ప్రభుత్వానికి లభించుతున్న సహకారానికి వారిని అభినందించారు.

భారతదేశానికి పెట్రోలియం పరికరాలు మిత్రదేశాలన్నిటినుండి వస్తున్నాయని, ఇటు పశ్చిమరాజ్యాలనుండి, అటుకూడా రాజ్యాలనుండి పెట్రోలియం పరికరాలు దిగుమతి చేసుకుంటామని తెలియజేశారని శ్రీ మాళవియా వివరించారు.

కోయిలీ, హల్దియా ఆయిల్ శుద్ధి కర్మాగారాలకు సోవియట్ యూనియన్‌తో చేసుకొన్న ఒప్పందాలను గురించి ఆయన ఈ సందర్భంలో ప్రస్తావించారు. మన దేశంలో చమురు పరిశ్రమను అభివృద్ధి చేసేందుకు మనకేమియా సాంకేతిక నిపుణులు చేస్తున్న సహాయానికి శ్రీ మాళవియా కృతజ్ఞత తెలిపారు.

పెట్రోలియం పరికరాల విషయంలో "తమ అవసరాలను గురించి శ్రీ మాళవియా మాట్లాడుతూ, కేవలం దేశంలో తయారయ్యే వాటితో తృప్తి పడితే సరిపోదు ప్రమాణం గలవనీ, అందువలన విదేశాలనుండి దిగుమతులు చేసుకోవలసిందే వస్తాయన్నారు.

చమురు పంపకరంగంలో ప్రభుత్వం ప్రవేశించడాన్ని ఆయన సమర్థించుతూ పరిశోధన, ఉత్పత్తి, చమురు పరిశుద్ధం చేసే రంగాల్లో ప్రభుత్వం ప్రవేశించినప్పుడు యింకా చమురు పంపిణీ బాధ్యతను తీసుకోవాడానికి వారి వాదనల్లో పని లేదన్నారు.

చమురు పరిశ్రమ రంగంలో పనాజీ కన్నా మూత్రాన్ని కామ పాటించుకున్నామన్నారు. కామ రంగంలో వుంటూ కేవలం కొత్తవారికి అవకాశం కల్పించాలనే విధానాన్ని చేపట్టామన్నారు

పంపిణీ రంగంలో ప్రముఖ పార్టీ కలవనీ, అందువలన అపోహలు ఏర్పడ తాయనీ కొన్ని సందర్భాల్లో కామాలని కూడా అపోహలు కలిగిస్తాయని ఆయన వివరించారు.

మలేషియా సమాఖ్యకై బ్రిటన్ శ్రద్ధ

కౌలాలంపూర్, డిసెంబరు 15

బోర్నియో తియగుబాటులో కొన్ని విదేశీయులు ఉన్నట్లు కొన్ని బలమైన నిదర్శనం లున్నట్లు బ్రిటిష్ వలసప్రభుత్వ రాజకార్యదర్శి లార్డ్ లాన్స్‌డేన్ నేడు చెప్పారు కాని వారి పేర్లు చెప్పటానికి నిరాకరించారు

మలేషియా గురించి అంతర్జాతీయ ప్రభుత్వ సంభాషణలకొరకు లండన్‌నుండి ఇక్కడకువచ్చిన లార్డ్‌లాన్స్‌డేన్ విలేకరులతో మాట్లాడారు.

మలేషియా అనేది మలయా, సింగపూరు, ఉత్తర బోర్నియో, సారవాక్, బ్రూనయ ముక్కలతో ఉత్తర బోర్నియా తియగుబాటుదారుల వ్యతిరేకం.

పాకిస్తాన్ దురాక్రమణ అంతం కావాలి

కాశ్మీరు ప్రధాని శ్రీ బక్షీ ఉద్బోధ

జమ్మూ, డిసెంబరు 15

కాశ్మీర్ ప్రధానమంత్రి శ్రీ బక్షీ గులాం మహమ్మద్ నేడిక్కడి జరిగిన పెద్ద బహిరంగసభలో ఉపన్యసిస్తూ "ఇండియా, పాకిస్తాన్‌ల మధ్య జరగబోయే సంప్రతింపుల్లో, పాకిస్తాన్ వారు 'ఆజాద్ కాశ్మీర్' ప్రశ్నను లేవనెత్తవద్దని తెలియజేశారు.

ఇండియా యెల్లప్పుడూ పాకిస్తాన్‌తో సంప్రతింపు ను ఆహ్వానిస్తుంది కాని యీ సమస్య పరిష్కారానికై భారతదేశం తన మూలధిధానాలను విడనాడబోదు

భారతదేశం మతరహిత రాజ్యాంగాన్ని రచించింది దాన్ని పక్షాన అవమానపరుస్తోంది పాకిస్తాన్‌లో జరిగే సంప్రతింపుల్లో 'ఆజాద్' కాశ్మీరు సమస్యకూడ భాగంగా వే వుంటుంది ఎందుకంటే 'ఆజాద్ కాశ్మీరు' ప్రాంతం కాశ్మీరులో చట్ట సమ్మతమైన భాగం. దాన్ని కేవలం విడదీయలేము.

చిత్రల్, హుంజా, గిల్‌గిట్ ఉత్తర ప్రాంతంలోని యాసిన్ ప్రాంతాలు కూడ కాశ్మీరులో చట్ట సమ్మతమైన భాగాలే ఇవి నూరు శాతం ఈ చర్చల్లో ప్రాతినిధ్యం వహిస్తాయి

కాశ్మీరు 1947 నుండే భారత్‌తో విలీనమైంది దానిని గురించి ఇక్కడ లేదు అదే అంతిమ నిర్ణయం కుదుర్చుకోవడం ఒక్క చోట గత 15 సంవత్సరాలుగా కాశ్మీరుపై పాకిస్తాన్ జరిపిన దురాక్రమణ అంతం కావాలి మన భూభాగాలను పాకిస్తాన్ ఖాళీ చెయ్యాలి

'ఆత్మనిర్ణయం' అనే ప్రచారాలు, ఉండేవనూ, ఈ సమస్యా పరిష్కారానికే దేశాలు మనయొద్ద మరకులు బలపరంగా ఆధ్యలేవు భారతదేశం తన సిద్ధాంతాలను ఆదర్శాలను విడనాడబోదు" అని ఉద్ఘాటించారు.

"తటస్థవిధానం మంచిది"

ఈ సందర్భంలో ఆయన ఇంకా యిలా అన్నారు: మతిప్రతిపదికపై తీసుకోవలసిన నిర్ణయమేదో కాపాడేభారతదేశంలోని కొలుగుకోట్లమంది ముస్లిములకు అన్యాయం చేసుంది

తటస్థ విదేశాంగ విధానాన్ని క్లాసిస్తూ "శాంతిమంత్రి మిత్రులు యీ విధానాన్ని విమర్శిస్తున్నారు ఈ విధానమే మనకు అనేక మైన లాభాలు చేకూర్చిందని వారు తెలుసుకోవాలి ఈ తటస్థ విదేశాంగ విధాన ఫలితంగానే పాకిస్తాన్ పశ్చిమ కూటమిలోని అనేక రాజ్యాలు, రష్యాలోనూ యీ విధ్వంక్రత పరిస్థితి 'మనకు సహాయం చేస్తున్నాయని గుర్తించాలి' అన్నారాయన

భారత్-పాక్ సంభాషణలు

ఏడుగురితో కూడిన పాక్ ప్రతినిధివర్గం

రావల్పిండి, డిసెంబరు 15

కాశ్మీరు తదితర విషయాలపై భారత-పాకిస్తాన్‌ల మధ్య మంత్రుల స్థాయిలో డిసెంబరు 21 నుండి ప్రారంభం కానున్న సంభాషణలలో పాల్గొనే పాకిస్తాన్ ప్రతినిధివర్గంలో, వారి నాయకుడు పరిశ్రమలమంత్రి శ్రీజుల్ఫికార్ భుట్టాను మినహాయిస్తే, ఏడుగురు సభ్యులూ, విశేషజ్ఞులూ మరి వుంటారని ఈ కాశ్మీరు ఇక్కడ ఒక అధికార ప్రకటన తెలుపబడింది.

రక్షణనిధికి సహకార సంఘాల విరాళం

విజయవాడ, డిసెంబరు 15

విజయవాడ కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు పరిధిలోని ఆగిరిపల్లి, ముప్పాళ్ళ, పత్సదాయి, కొమరవోలు మొదలైన సహకారసంఘాలు, బ్యాంకుసిబ్బంది కలసి జాతీయరక్షణనిధికి రు. 752-14 లు విరాళంగా ఇచ్చారు ఈ మొత్తాన్ని విజయవాడ స్టేటుబ్యాంకులో చెల్లించారు

లోగడ యీ బ్యాంకు పరిధిలోని సహకారసంఘాలు, సిబ్బంది కలసి రు 9834-31 లు యిచ్చిన విషయం పాఠకులకు విదితమే (వి వి.)

వైద్య సౌకర్యాల కొనసాగింపు

మిలిటరీ సర్వీసులోకి వెళ్ళిన ఉద్యోగుల కుటుంబాలకు

న్యూఢిల్లీ, డిసెంబరు 15

ప్రస్తుత అసాధారణ పరిస్థితుల్లో మిలిటరీ సర్వీసులో పాల్గొనే ప్రభుత్వోద్యోగులకుటుంబాలకు వైద్యసౌకర్యాలు యింతకు ముందువలె కొనసాగించబడతాయని కేంద్ర పురోగతి శాఖ పత్రికా ప్రకటన వెలువడింది.

వీరిలో ఉద్యోగాలలో పాల్గొన్నప్పుడు ఎలాంటి వైద్య సౌకర్యం పొందే దో యిప్పటికూ పరిస్థితి అలాగే వుండగలదని ఆ ప్రకటనలో ఉంది.

ఆంధ్రప్రదేశ్ న్యాయశాఖ మంత్రి శ్రీ టి. వి. నరసింహారావు జీతభత్యాల నిధికి రు. 400 లు విరాళం ఇచ్చారు.

భారత - పాకిస్తాన్ చర్చలకు ప్రాతిపదిక జనవాక్య సేకరణే'

— అయూబ్ ఖాన్ వైఖరి

కరాచీ, డిసెంబరు 15

కాశ్మీరు సమస్యపై భారత - పాకిస్తాన్‌ల మధ్య త్వరలో జరుగబోతున్న సంభాషణలకు సిద్ధత పాలిసైన, న్యాయసమ్మతమైన జనవాక్య సేకరణ జరగాలన్నదే ప్రాతిపదికగా వుండాలని పాక్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ నేడు అన్నారు

రావల్పిండి నుండి ఇక్కడికు వచ్చిన అయూబ్‌ఖాన్ విలేకరులతో మాట్లాడుతూ ఇంకా ఇలా అన్నారు "పరస్పరా ఇంతకంటే తుంచి ప్రత్యామ్నాయ ప్రాతిపదికను చూపించినట్లయితే మేము ఆలోచిస్తాము"

పరిష్కారంకు జనవాక్య సేకరణ ఆధారం అని, ఆ పద్ధతిని విశ్వరాజ్య సమితి రూపొందించిందని, భద్రతా సమితి సమర్థించిందని అయూబ్ చెప్పారు

పాకిస్తాన్ తమకు తానుగా పరిష్కారంకు ఏ క్రొత్త రూపరేఖలను పెట్టదని అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ స్పష్టంగా చెప్పారు.

పై నాలో పరిష్కారం వివాదం ముగిసే వరకు కాశ్మీరు సమస్యకు నిజమైన పరిష్కారం ఉండదని ఈ మధ్య పెరిగిన ఇంటర్వ్యూలో ప్రధాని నెహ్రూ అన్న మాటలను ఒక విలేకరి అయూబ్‌ఖాన్ దృష్టికి తీసుకువెళ్లగా ఆయన యిలా అన్నారు.

"వా స్తవిక పరిస్థితులను ఎదుర్కొనవలసినప్పుడు మనంచిక్కులను ఎదుర్కోవలసిన అవసరం వుంద నేది భారత దేశం తీసుకున్న ఈ వైఖరి మనకు తెలుపుతున్నది

అయితే రావల్పిండిలో ఈ నెల 26న జరిగే మంత్రివర్గ స్థాయిలో ప్రారంభం కాబోతున్న సంభాషణలు ఎలా సాగుతాయోనేది చూడాలని అయూబ్ అన్నారు.

ఆయనింకా యిలా అన్నారు:

"మాతో భారతదేశము ఒప్పందము చేసుకోడానికి ఇష్టపడుతుందా లేదా చూడటమే ఈసంభాషణలయొక్క ముఖ్యఉద్దేశము."

జరగబోయే సంభాషణల 'సున్నిత విషయము' అంటుచేత నేటిని 'సున్నితం' గానే నిర్వహించాలని ఆయన అన్నారు.

షేక్ అబ్దుల్లా ఈ సంభాషణలలో పాల్గొనండం తాను ఆహ్వానిస్తానని, అయితే "ఆయనకు తుదకు కాశ్మీరు అనే ఒక ప్రశ్న కు సమాధానం గా అయూబ్‌ఖాన్ చెప్పారు. 'ఆజాద్ కాశ్మీర్ ప్రభుత్వ' ప్రతినిధి ఎవరికి సంభాషణలలో పాల్గొంటారా అన్న ప్రశ్నకు అయూబ్ సమాధానం చెప్తూ "ఆజాద్ కాశ్మీర్ ప్రభుత్వము యొక్క అభిప్రాయాలను పాకిస్తాన్ ప్రభుత్వము ఇప్పటికే తీసుకొన్నదని తెలిపారు.

రష్యాలో అమెరికా గూఢచారులు

మాస్కో, డిసెంబరు 15

సోవియట్ కమ్యూనిస్టుపార్టీ పత్రిక "ప్రవదా" ఈ రోజు మరో ముగ్గురు అమెరికా రాయబార కార్యాలయాల ఉద్యోగుల్ని ఒక గూఢచారి దళంలో సంబంధం వున్నట్లుగా ఆరోపించింది. వీరు మాస్కోలోని లాంతరు స్తంభాలు మీదా, ఒక టేపులకొట్టు తలుపులూ రహస్యపు గుర్తులు పెట్టడం ద్వారా సంకేతాల్ని అందజేసేవారు. ఈ ముగ్గురు అమెరికన్లు లా (ప్రస్తుతం అరెస్టయివున్న ఒక రమ్యక్ ద్వారా సమాచారాన్ని సేకరించేవారు. గూఢచారిగా పని చేశాడన్న ఆరోపణపై (ప్రస్తుతం న్యాయస్థానంలో విచారణ జరగనున్న బ్రిటిషు పర్యటకుడు శ్రీ గ్రెవిల్లే వైట్‌తో ఈ రష్యన్ లా